RNI TITLE CODE: 16425 www.andhrapragathi.com

ప్రతి అక్షరం ప్రజాహితం

నేటి ఆంధ్రప్రగతి

తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుండి నూతనంగా ప్రారంభించబడి అత్యంత ప్రజాదరణ పొందుతున్న తెలుగు దినపత్రిక ఆంధ్రప్రగతిలో పనిచేసేందుకు ఉత్సాహవంతులైన పాత్రికేయులను ఆహ్వానిస్తున్నాము. జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు, మండల రిపోర్టర్లు కావలెను. (కొత్తవారికి అవకాశం కల్పించబడును)

సెల్: 8121133006
9494220260


ప్రతి అక్షరం ప్రజాహితం ఆంధ్రప్రగతి తెలుగు దినపత్రిక

సంపుటి - 01 సంచిక - 364 పేజీలు - 05 వెల - 04/- శుక్రవారం 20 సెప్టెంబర్ 2024

# 3 ఏళ్లలో ప్రతి ఇంటికీ సురక్షిత నీరు .!

- ◆జల్ జీవన్ మిషన్ పథకాన్ని వైసీపీ ప్రభుత్వం నిర్వీర్యం చేసింది.
- ◆మ్యాచింగ్ గ్రాంట్ ఇవ్వకుండా నిర్లక్ష్యం చేసింది
- ◆గ్రామీణ నీటి సరఫరా, జల్ జీవన్ మిషన్ పథకం సమీక్షలో సీఎం

అమరావతి,ఆంధ్ర ప్రగతి సెప్టెంబర్ 19: : రాబోయే మూడేళ్లలో ప్రతి ఇంటికీ కుళాయి ద్వారా సురక్షిత నీటిని అందించాలి, ఇందుకు అనుగుణంగా పనుల్లో పురోగతి సాధించాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. నిరంతరాయంగా ఇంటింటికీ తాగునీరు అందించడమే ప్రభుత్వ ధ్యేయం అని స్పష్టం చేశారు. వెలగపూడి సచివాలయంలో గ్రామీణ నీటి సరఫరా, జల్ జీవన్ మిషన్ పథకాలపై సిఎం సమీక్ష చేశారు. 26 జిల్లాల్లో 95.44 లక్షల ఇళ్లకు కుళాయి కనెక్షన్ ద్వారా నీటిని అందించాల్సి ఉంది, ఇందులో 2019 ఆగస్టుకు ముందే 31.68 లక్షల ఇళ్లకు కుళాయి కనెక్షన్లు ఉన్నాయని అధికారులు సీఎంకు వివరించారు. 2019-24 మధ్య వైసీపీ ప్రభుత్వం కేవలం 39.30 లక్షల కనెక్షన్లు మాత్రమే ఏర్పాటు చేయగలిగిందన్నారు. గత వైసీపీ ప్రభుత్వం సకాలంలో మ్యాచింగ్ గ్రాంట్ ఇవ్వలేదు, అందువల్ల కేవలం 5 జిల్లాల్లో మాత్రమే 90 శాతానికి పైగా ట్యాప్ కనెక్షన్లు పూర్తయ్యాయని అధికారులు వివరించారు. అనంతరం సీఎం మాట్లాడుతూ....“ప్రతి ఇంటికి సురక్షిత నీరు ఇవ్వాలన్న ఉద్దేశ్యంతో ఎన్డీయే ప్రభుత్వం జల్ జీవన్ మిషన్ కార్యక్రమాన్ని తీసుకొచ్చింది. ఇటువంటి బృహత్తర కార్యక్రమాన్ని వైసీపీ ప్రభుత్వం నిర్వీర్యం చేయడంతో పాటు నిధులు తీసుకురావడంలో కూడా ఘోరంగా విఫలమైంది. కేంద్రం ఇచ్చిన రూ.27,248 కోట్లలో వైసీపీ ప్రభుత్వం రూ.4235 కోట్లు మాత్రమే ఖర్చు చేసింది. ఇంకా 28 లక్షల ఇళ్లకు ట్యాప్ కనెక్షన్లు ఇవ్వాల్సి ఉంది. జల్ జీవన్ మిషన్ పథకాన్ని ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్, కేరళతో పాటు పలు రాష్ట్రాలు బ్రహ్మాండంగా వినియోగించుకున్నాయి. కానీ వైసీపీ ప్రభుత్వ అలసత్వం, మ్యాచింగ్ గ్రాంట్ ఇవ్వకపోవడం కారణంగా పనులు ముందుకు సాగలేదు. తాగు నీటి సమస్యకు శాశ్వత పరిష్కారం దిశగా ఇక అడుగులు పడాలి.



2019కి ముందే పలు గ్రామాల్లో నిర్మాణమై ఉన్న ట్యాంకర్ల ద్వారా ట్యాప్ కనెక్షన్లు ఏర్పాటు చేసి నీటి సరఫరా చేశాం. **మిగతాది 2లో...**

మిగతాది 2లో...

# పవన్ ఆదేశాల మేరకు నడుచుకుంటా.!

- మాజీ మంత్రి బాలినేని
- -కలిసి నడిచిన వారికి చోటు లేకుండా చేశారు
- -వైకాపా అధినేత జగన్‌పై బాలినేని విమర్శలు



**ఆంధ్ర ప్రగతి మంగళగిరి సెప్టెంబర్ 19:** అడిగిన వెంటనే పార్టీలోకి ఆహ్వానించిన జనసేన అధినేత పవన్ కల్యాణ్‌కు కృతజ్ఞతలు తెలుపుతున్నట్టు మాజీమంత్రి బాలినేని శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. మంగళగిరిలోని పార్టీ కార్యాలయంలో పవన్‌తో భేటీ అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. త్వరలో ఒంగోలులో కార్యక్రమం ఏర్పాటు చేసి పవన్ సమక్షంలో జనసేనలో చేరనున్నట్టు బాలినేని తెలిపారు.“పవన్ ఆదేశాల మేరకు పనిచేస్తా. అందరినీ కలుపుకొని జనసేన అభివృద్ధికి కృషిచేస్తా. జగన్‌ను బ్లాక్‌మెయిల్ చేసినట్టు కొన్ని యూట్యూబ్ ఛానళ్లు రాశాయి. గతంలో నన్ను ఎన్ని ఇబ్బందులు పెట్టినా వైకాపాను వీడలేదు. జగన్‌ను నమ్మి ఆస్తులు పోగొట్టుకున్నా. సమావేశాల్లో జగన్ ఎప్పుడూ నా గురించి మాట్లాడలేదు. నాతో పరిచయం లేకపోయినా పవన్ నా గురించి మంచిగా మాట్లాడారు. నాకు పదవులు ముఖ్యం కాదు.. గౌరవం కావాలి. స్వచ్ఛందంగా జనసేనలో చేరుతున్నా.. పదవులు ఆశించలేదు” అని బాలినేని తెలిపారు.

# ప్రజా రాజధాని అమరావతిలో మెగా టూరిజం హబ్ ఏర్పాటు.!

- ప్రకృతి వైపరీత్యాల కారణంగా రాష్ట్రంలో
- భారీగా నష్టపోయిన పర్యాటక శాఖ.
- నాటక రంగంకు సంబంధించిన ప్రత్యేక కార్యక్రమాలు.
- రాష్ట్రంలో స్టూడియోలు నిర్మించడానికి ముందుకు వస్తే రాష్ట్ర
- ప్రభుత్వం తరపున సహకారం అందిస్తామని సినీనిర్మాతలకు లేఖ.
- తెలుగు చలన చిత్ర పరిశ్రమ రాష్ట్రంలో
- అభివృద్ధి చెందేందుకు అవసరమైన చర్యలు
- రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్.



# హోం మంత్రి అనితను కలిసిన ముంబయ్ నటి జెత్వాని.!


**మీకూ భద్రతా కల్పిస్తాం నటి జెత్వానికి హోం మంత్రి హామీ**

- -కేసు ముగిసే వరకూ విజయవాడలో భద్రత కల్పించాలంటూ వినతిపత్రం అందజేసిన ముంబయ్ నటి.
- -నిందితులు ఎంతటివారైనా చట్టపరంగా శిక్షిస్తామని ధైర్యం చెప్పిన హోంమంత్రి.



2లో

# తిరుమల లడ్డూ ప్రసాదంపై టీడీపీ, వైసీపీ నీచ రాజకీయాలు: వైఎస్ షర్మిల



ఆంధ్ర ప్రగతి అమరావతి సెప్టెంబర్ 19: రాష్ట్రంలో తిరుమల శ్రీ వేంకటేశ్వరస్వామి వారి లడ్డూ ప్రసాదం పై చర్చలు జరుగుతున్నాయి. కొద్దిరోజులుగా సీఎం చంద్రబాబు వైసీపీ ఎంపీ వైవీ సుబ్బారెడ్డి మధ్య తిరుమల లడ్డూ ప్రసాదం విషయంలో మాటల యుద్ధం కొనసాగుతున్న విషయం తెలిసిందే. ఈ క్రమంలో తాజాగా తిరుమల లడ్డూ ప్రసాదం పై ఏపీ పీసీసీ చీఫ్ వైఎస్ షర్మిల సంచలన వ్యాఖ్యలు చేశారు. తిరుమల ఆలయాన్ని అపవిత్రం చేస్తూ హిందువుల మనోభావాలను దెబ్బతీసేలా టీడీపీ, వైసీపీలు నీచ రాజకీయాలు చేస్తున్నాయని వైఎస్ షర్మిల ఫైరయ్యారు. లడ్డూ ప్రసాదం లో నెయ్యికి బదులు జంతువుల నూనెలు వాడారన్న సీఎం చంద్రబాబు వ్యాఖ్యలు తిరుమల ప్రతిష్ఠకు భంగం కలిగించేలా ఉన్నాయన్నారు. ఈ నేపథ్యంలో మీ ఆరోపణల్లో రాజకీయ కోణం లేకుంటే తక్షణమే ఉన్నత స్థాయి కమిటీ వేయండి. లేదా సీబీఐతో విచారణ జరిపించండి అని వైఎస్ షర్మిల డిమాండ్ చేశారు. ఘోర అపచారానికి పాల్పడిన నీచులు ఎవరో తేల్చండి అని వైఎస్ షర్మిల ట్విట్టర్ వేదికగా పేర్కొన్నారు.

# తిరుపతి లడ్డులో కొవ్వు నిజమేనా..?



ఆంధ్రప్రగతి అమరావతి సెప్టెంబర్ 19:

తిరుమల లడ్డులో జంతువుల కొవ్వు ఉందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు బుధవారం చేసిన ఆరోపణలు దేశ వ్యాప్తంగా సంచలనం అయ్యాయి. ఈ అంశంపై విచారణ జరపాలని హిందుత్వ సంస్థలు కూడా పెద్ద ఎత్తున డిమాండ్ చేస్తున్నాయి.విశ్వ హిందూ పరిషత్ తో పాటుగా హిందూ మహా సభ సైతం స్పందించింది. దీనిపై విచారణ జరిపి వాస్తవాలు వెలుగు తీసి నిందితులకు శిక్ష పడేలా చేయాలని డిమాండ్ చేస్తున్నాయి. ఇప్పుడు ఇది రాజకీయ దుమారానికి కూడా కారణం అయింది. వైసీపీ నేతలు మీడియా సమావేశం పెట్టి చంద్రబాబు ప్రమాణం చేయాలని డిమాండ్ లు కూడా చేస్తున్న సంగతి తెలిసిందే. మాజీ టీటీడీ చైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి మాట్లాడుతూ లడ్డు ప్రసాదంలో జంతువుల నెయ్యి కలిపామని సీఎం చంద్రబాబు నాయుడు వ్యాఖ్యలు అత్యంత హేయమైనవి.. అని మండిపడ్డారు. 140 కోట్ల హిందువుల మనోభావాలను ఇవి దెబ్బతీసే విధంగా ఉన్నాయి అని ఆరోపించారు. హీనమైన చర్యలకు పాల్పడి ఉంటే వారికి తగిన శాస్తి కచ్చితంగా వెంకటేశ్వర స్వామి చేస్తాడు అన్నారు. అయితే తాజాగా టీటీడీ అధికారికంగా విడుదల చేసిన ఓ నోట్ లో కీలక విషయాలు బయటకు వచ్చాయి. తిరుమల లడ్డులో ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆరోపించినట్టుగా జంతువుల కొవ్వు వాడినట్టుగా నిర్ధారణ అయింది. ఆర్గానిక్ నెయ్యితోనే తాము నైవేద్యాలు, ప్రసాదాలు తయారు చేశామని వైసీపీ క్లారిటీ ఇచ్చినా తాజాగా టీటీడీ నుంచి వచ్చిన ఓ రిపోర్ట్ ఇప్పుడు వైరల్ అవుతోంది. జాతీయ మీడియా సైతం ఈ విషయంపై ఫోకస్ పెట్టింది. దీనితో వైసీపీపై అన్ని వర్గాల నుంచి విమర్శలు వస్తున్నాయి. గత అయిదేళ్ళుగా వాడిన నెయ్యిలో జంతువుల కొవ్వు ఉందని రిపోర్ట్ లో స్పష్టమైంది. కేంద్ర ప్రభుత్వం ద్వారా గుర్తింపు పొందిన ల్యాబ్ ఈ విషయాన్ని నిర్ధారించింది. జులై 8, 2024న ప్రసాదం సాంపిల్స్ పంపగా%ా% జులై 17న ఎన్డీడీబీ సీఏఎల్ఎఫ్ ల్యాబ్ నివేదిక ఇచ్చిన నివేదికలో ఈ విషయం స్పష్టమైంది. ఆవు నెయ్యిలో సోయాబీన్, పొద్దు తిరుగుడు, ఆలివ్, గోధుమ బీన్, మొక్కజొన్న, పత్తి గింజలతోపాటు చేప నూనె, బీఫ్ టాలో, పామాయిల్, పంది కొవ్వు ఉందని ల్యాబ్ ఇచ్చిన రిపోర్ట్ లో స్పష్టంగా అర్ధమైంది.

# మైనార్టీల సంక్షేమం ప్రభుత్వ ధ్యేయం.!

**-మైనార్టీల అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళిక.**
**-రాష్ట్ర మైనార్టీ సంక్షేమ న్యాయ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్.**
**-వరద ముంపు ప్రాంతాల్లో దెబ్బతిన్న మసీదులకు మైకు సెట్లు, కార్పెట్లు పంపిణీ.**



ఆంధ్ర ప్రగతి విజయవాడ సెప్టెంబర్19:
రాష్ట్రంలోని మైనార్టీల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని, ఇదే లక్ష్యంతో కార్యాచరణ అమలుకు చంద్రబాబు నేతృత్వంలో రాష్ట్ర ప్రభుత్వం ముందుకు సాగుతున్నదని రాష్ట్ర మైనారిటీ సంక్షేమ, న్యాయ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ అన్నారు. గురువారం విజయవాడలో వరదవిపత్తుతో ముంపుకు గురైన ప్రాంతాలలో నష్టపోయిన 60 మసీదులకు మైక్ సెట్లు, ముసల్లాలు (కార్పెట్) పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ప్రొద్దుటూరు కడప జిల్లా, కర్నూల్ ముస్లిం సోదరులు మరియు జాహిద్ అలి ఖాన్ ఆధ్వర్యంలో,మైనారిటీ హక్కుల పరిరక్షణ సమితి సహకారంతో నిర్వహించిన పంపిణీ కార్యక్రమానికి మంత్రి ఫరూక్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ టిడిపి ప్రభుత్వ హయాంలోనే మైనార్టీల సంక్షేమానికి పెద్ద పీట వేయడం జరిగిందని అన్నారు. కొత్త మసీదుల నిర్మాణం, మసీదుల, మరమ్మత్తులకు ప్రత్యేకంగా నిధులు, ముస్లిం మైనారిటీలు ఆర్థికంగా నిలదొక్కుకునేందుకు మైనార్టీ కార్పొరేషన్ ద్వారా విరివిగా రుణాలు, దుల్హన్ పథకం, మైనార్టీ విద్యార్థులకు విదేశీ విద్య సదుపాయం ఇలా ఎన్నో సంక్షేమ కార్యక్రమాలను టిడిపి ప్రభుత్వం అమలు చేసిందని అన్నారు. ఐదేళ్ల వైసీపీ పాలనలో మైనార్టీల సంక్షేమాన్ని జగన్ ప్రభుత్వం తుంగలో తొక్కిందని అన్నారు. మైనార్టీల సంక్షేమ అభివృద్ధి కోసం టిడిపి అమలు చేసిన సంక్షేమ పథకాలను జగన్ ప్రభుత్వం పూర్తిగా నిర్వీర్యం చేసిందని ధ్వజమెత్తారు. టిడిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లోనే ప్రజల ఆకాంక్షలు కు అనుగుణంగా ఏ నమ్మకంతో కూటమికి ఓటు వేసి గెలిపించారో, ప్రజల నమ్మకానికి అనుగుణంగా 1000 రోజుల ప్రగతిని కూటమి ప్రభుత్వం సాధించిందని పేర్కొన్నారు. ఎన్నికలకు ముందు ప్రజలకు ఇచ్చిన హామీలన్నింటిని చంద్రబాబు నేతృత్వంలో కూటమి ప్రభుత్వం నెరవేర్చడం జరుగుతుందని అన్నారు. విజయవాడలో గతంలో ఎన్నడు లేని విధంగా వరద ముంపుతో తీవ్ర నష్టం జరిగిందన్నారు. వరద ముంపు బాధితులను ఆదుకునేందుకు ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుందని అన్నారు. బాధితులను ఆదుకునేందుకు ఇప్పటికే ముంపుకు గురైన ప్రాంతాల్లో నీటమునిగిన గృహాలకు గతంలో ఎన్నడు లేని విధంగా పరిహార మొత్తాన్ని చంద్రబాబు ప్రకటించారని గుర్తు చేశారు. నీట మునిగిన కాలనీలలో నష్ట ప్రభావాన్ని తాను కూడా స్వయంగా పరిశీలించానని, మంపు బాధితుల కష్టాలు తీవ్ర ఆవేదనను కలిగించాయని మంత్రి ఫరూక్ పేర్కొన్నారు. మసీదులు పూర్తిగా వరద నీటితో మునిగిపోయి నీటి మోటార్లు , మైక్ సెట్లు , స్పీకర్లు , జానిమాజ్లు అన్ని మునిగిపోయి ఒక్క మసీదుకు లక్ష నుంచి రెండు లక్షల నష్టం వాటిల్లినట్టు గుర్తించడం జరిగిందని,ఈ అంశాన్ని ప్రభుత్వం దృష్టికి కూడా తీసుకెళ్లడం జరిగిందని అన్నారు. అయితే ప్రభుత్వం దగ్గర ఉన్న నిధుల సమస్యను గుర్తించి అన్ని ప్రభుత్వ%శీ% చేయాలంటే సాధ్యం కాదని తన వంతు కర్తవ్యాన్ని ప్రతి ఒక్కరు నిర్వహించాలనే ఉద్దేశంతో రాయలసీమ ప్రాంతంలో ముస్లింలు అధికంగా ఉన్నందున కొంతమంది ముఖ్య నాయకులతో మాట్లాడి వెంటనే వాటికి మరమ్మతులు చేయించేందుకు కార్యాచరణ రూపొందించి అమలు చేస్తున్నట్లు మంత్రి అన్నారు. బోర్డు సీఈఓ నివేదిక మేరకు దాదాపు 60 మసీదులలో వరద ప్రభావానికి దెబ్బతిన్నట్టుగా గుర్తించడం జరిగిందని, ఈ మసీదులన్నింటికీ తక్షణసాయంగాకడప జిల్లా పొద్దుటూరు, కర్నూలుకు చెందిన ముస్లిం సోదరులు మొదటి విడతగా నష్టపోయిన మైక్ సెట్లు ఇవ్వడానికి ముందుకొచ్చారని కృతజ్ఞతలు తెలిపారు. . దాదాపు 9 లక్షల ఖర్చుతో కూడిన 60 మైక్ సెట్ లను, ఆమ్లిఫైర్స్ ,13 లక్షల ఖర్చుతో జానిమాజ్ (ప్రేయర్ మాట్స్) లను మంత్రి చేతుల మీదుగా పంపిణీ చేశారు. వరద ముంపు బాధితులను ఆదుకునేందుకు ప్రభుత్వమే కాకుండా ప్రజలు కూడా ముందుకు వచ్చి ఆదుకోవాలని,ఇప్పటికే వందలాది మంది దాతలు ముఖ్యమంత్రి సహాయ నిధికి విరాళాలు అందిస్తున్న వారందరికీ కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలోమైనారిటీ హక్కుల పరిరక్షణ సమితి జాతీయ అధ్యక్షుడు ఫారూఖ్ షిబ్లీ,టిడిపి రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శిలు ఎంఎస్ బేగ్, అబ్దుల్ రజాక్,మౌలానా హుస్సేన్ మైనారిటీ హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, ఇస్మాయిల్ ఖురేషి, తౌహిద్ అంజుమ్, నాదిర్ బాషా, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా రాజధాని అమరావతిలో మెగా టూరిజం హబ్ ఏర్పాటు.!

ఆంధ్ర ప్రగతి రాజమహేంద్రవరం సెప్టెంబర్ 19:
కేంద్ర ప్రభుత్వ సహకారంతో రాబోయే ఐదేళ్లలో రాష్ట్రంలో అన్ని చోట్ల టురిజం అభివృద్ధి చేస్తామని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ వెల్లడించారు. సెప్టెంబర్ 27వ తేదీన ప్రపంచ పర్యాటక దినోత్సవం నేపథ్యంలో సంబంధిత ఏర్పాట్ల అంశంపై గురువారం రాజమహేంద్రవరంలోని ఆర్ అండ్ బీ అతిథి గృహంలో మంత్రి కందుల దుర్గేష్ మీడియా సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ 1980వ సంవత్సరం నుండి ప్రపంచవ్యాప్తంగా పర్యాటక దినోత్సవం జరుపుకోవడం ఆనవాయితీగా వస్తుందని వివరించారు. ఈ క్రమంలో సెప్టెంబర్ 27వ తేదీన విజయవాడలో రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ చేతుల మీదుగా ప్రపంచ పర్యాటక దినోత్సవాన్ని జరపాలని నిర్ణయించామని పేర్కొన్నారు. 38 విభాగాల్లో టూరిజంకు సంబంధించిన హెూటళ్లు, స్పాట్లలో అవార్డులను ప్రదానం చేయనున్నామని స్పష్టం చేశారు. రాజధాని అమరావతిలో మెగా టూరిజం హబ్ ఏర్పాటుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామన్నారు.

రాష్ట్రంలో ఒక్కొక్క ప్రాజెక్టు రూ. 100 కోట్లకు మించకుండా రూ.250 కోట్లతో శాసి (స్కీమ్ ఫర్ స్పెషల్ అసిస్టెన్స్ టూ స్టేట్స్ ఫర్ కేపిటల్ ఇన్వెస్ట్ మెంట్ ) స్కీం ద్వారా నిధులు కేటాయించేందుకు కేంద్రం ముందుకు వచ్చిందన్నారు. కేంద్ర అందించే సాయానికి అదనంగా సీఎం, డిప్యూటీ సీఎంల కృషితో మరిన్ని నిధులు కేటాయించేలా ప్రయత్నం చేసి మొత్తం రూ. 400 కోట్లతో రాష్ట్రంలో 4 ఐకానిక్ టూరిస్ట్ సెంటర్స్ ను ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. మొదటగా నంద్యాల జిల్లా శ్రీశైలంలో ఎకో టూరిజం, అధ్యాత్మిక కేంద్రంగా అభివృద్ధి చేస్తామన్నారు. స్థానికంగా టైగర్ రిజర్వ్ ఉండటం, వాటర్ ఫాల్స్ ఇలా అన్నింటిని కలిపి టూరిజం సర్క్యూట్ గా అభివృద్ధి చేస్తామన్నారు. రెండోది అఖండ గోదావరి పేరుతో కాకినాడ, కోనసీమ, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి, ఏలూరు జిల్లాలోని కొన్ని ప్రాంతాలను కలుపుకొని మరో ఐకానిక్ టూరిస్ట్ సెంటర్ ను ఏర్పాటు చేస్తామన్నారు. మూడోది బాపట్ల జిల్లాలోని అద్భుతమైన బీచ్ కారిడార్ ను అభివృద్ధి చేస్తామని, సూర్యలంకలో రిసార్ట్స్ ఏర్పాటు చేస్తామన్నారు. నాలుగవది నంద్యాల జిల్లాలోని సంగమేశ్వరం ప్రాంతాన్ని కూడా ఐకానిక్ సెంటర్ గా మార్చేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. అక్టోబర్ 15వ తేదీన కేంద్ర ప్రభుత్వానికి సంబంధింత సమగ్ర నివేదిక (డీపీఆర్) పంపించి ఆమోదం తీసుకున్న తర్వాత వెంటనే పనులు ప్రారంభిస్తామని స్పష్టం చేశారు. అధ్యాత్మిక కేంద్రాల్లో కొన్ని రోజులపాటు యాత్రికులు ఉండేలా ఏర్పాట్లు చేస్తున్నామని మంత్రి దుర్గేష్ స్పష్టం చేశారు. ఉదాహరణకు శ్రీశైలం భ్రమరాంబ మల్లిఖార్జున స్వామి దర్శనం చేసుకున్న యాత్రికులు ఒక రోజు సత్రంలో ఉండి తిరిగి వచ్చేస్తున్నారన్నారు. ఒక పూటకే పరిమితమైన టెంపుల్ టూరిజాన్ని రెండు మూడు రోజులు ఉండేలా చర్యలు తీసుకుంటామన్నారు. శాసీ స్కీం ద్వారా ఒక ప్రాంతానికి యాత్రికులు వెళితే కేవలం దైవ దర్శనమే కాకుండా ఎకో టూరిజం, టైగర్ రిజర్వ్, వాటర్ ఫాల్స్ సైతం సందర్శించే విధంగా సంబంధిత ప్రాంతాలను అభివృద్ధి చేస్తామన్నారు. పుణ్యక్షేత్రాల్లో సత్రాలున్నప్పటికీ అవి రెండు మూడు రోజుల పాటు నివాసయోగ్యంగా ఉండేందుకు అనుకూలంగా లేని కారణంగా రిసార్ట్స్ నిర్మించేలా చర్యలు తీసుకుంటామన్నారు.

రాష్ట్రంలో ప్రకృతి సౌందర్య ప్రాంతాలను చూపించి పెట్టుబడిదారులను ఆకర్షిస్తున్నామన్నారు. ఓబెరాయ్, మేఫైర్ తదితర సంస్థలను ఆకర్షిస్తున్నామన్నారు. ఇప్పటికే తిరుపతి, గండికోట, పిచ్చుకలంకలో రిసార్ట్స్ ఏర్పాటు చేసేందుకు ఒబెరాయ్ సంస్థ ముందుకొచ్చిందని తెలిపారు. కేంద్ర స్వదేశీ దర్శన్ పథకం ద్వారా అరకు, లంబసింగిని అడ్వంచర్ కేంద్రంగా తీర్చిదిద్దాలని భావిస్తున్నామన్నారు. బొర్రా గుహల్లో మంచి సౌండ్, లైటింగ్ ఏర్పాటు చేసి మరింత ఆకర్షణీయంగా తీర్చిదిద్దుతామని మంత్రి వివరించారు. బ్లూఫాగ్ బీచ్ గా రుషికొండ బీచ్ ను అభివృద్ధి చేసేందుకు అడుగులు వేస్తున్నామన్నారు. నీరున్న పర్యాటక ప్రాంతాల్లో వాటర్ స్పోర్ట్స్ ను ప్రవేశపెట్టాలని ఆలోచిస్తున్నామన్నారు.

ప్రసాద్ స్కీం క్రింద (పిలిగ్రమేజ్ రిజువనేషన్ అండ్ స్పిరుచ్యువల్ హెరిటేజ్ అగ్నమంటేషన్ డ్రైవ్) అన్నవరం పుణ్యక్షేత్రాన్నిరూ. 25.32 కోట్ల అభివృద్ధి చేస్తున్నామన్నారు. అన్నదానం కోసం డైనింగ్ హాల్, టాయిలెట్ల ఏర్పాటు, దుస్తులు మార్చుకునే గదులు, ఈ-వెహికల్స్ ఏర్పాటు చేస్తామన్నారు. సెప్టెంబర్ 3న టెండర్లు పిలవడం జరిగిందన్నారు. తద్వారా అధ్యాత్మిక పర్యాటకానికి బాటలు వేసి అత్యధిక పర్యాటకులు వచ్చేలా చర్యలు తీసుకుంటామన్నారు. ఇందుకోసం రిక్వెస్ట్ ఫర్ ప్రపోజల్ ను ప్రకటించామన్నారు. ఆసక్తిగల వారి నుండి ప్రతిపాదనలు స్వీకరిస్తామన్నారు.

ఆంధ్రప్రదేశ్ టూరిజం డెవలప్ మెంట్ కార్పొరేషన్ (ఏపీటీడీసీ) ద్వారా ఏసీ బస్సుల ద్వారా టెంపుల్ ప్యాకేజీ ప్రకటిస్తామన్నారు. టెంపుల్ సర్క్యూట్ లో భాగంగా కాకినాడలోని ప్రధానమైన క్షేత్రాలైన కోరుకొండ, అన్నవరం, అంతర్వేది, వాడపల్లితో పాటు శక్తిపీఠాలు, సామర్లకోట, ద్రాక్షారామం లాంటి పంచారామాలను కలుపుతూ ఏసీ బస్సులు ఏర్పాటు చేస్తామన్నారు.

కేంద్రం కూడా పర్యాటకంపై ప్రత్యేక దృష్టిసారించిందని మంత్రి దుర్గేష్ పేర్కొన్నారు. లఘు చిత్రాల (షార్ట్ ఫిల్మ్స్) ద్వారా టూరిజం పై ప్రత్యేక అవగాహన కల్పించబోతున్నామన్నారు. ఇప్పటికే పర్యాటక అభివృద్ధిపై డీపీఆర్ లు సిద్ధం చేశామన్నారు. టూరిజం సర్క్యూట్స్ ఏర్పాటు చేసే దిశగా అడుగులు వేస్తున్నామన్నారు. సోషల్ మీడియాలో రీల్స్ రూపంలో ప్రచారం కల్పిస్తున్నామన్నారు. సినిమాల్లో షూటింగ్ జరిపిన ప్రాంతం పేరును పొందుపర్చాలని కోరుతున్నామన్నారు. ఉదాహరణకు పుష్ప సినిమా జరిగిన ప్రాంతం షూటింగ్ స్పాట్ గా మారిందన్నారు. రిసార్టులున్నాయన్నారు. గతంలో వసతుల లేమి, నిర్వహణ లేని కారణంగా నాశనమయ్యాయన్నారు. వాటిని పునరుద్ధరించే కార్యక్రమానికి ఇప్పటికే శ్రీకారం చుట్టామని త్వరలోనే పూర్తిస్థాయిలో వినియోగంలోకి తెస్తామన్నారు. చంద్రగిరి పోర్టులో లైట్ అండ్ సౌండ్ షోలు ఏర్పాటు చేశామని, త్వరలోనే ప్రారంభిస్తామన్నారు.

అందమైన ప్రకృతి సౌందర్యమున్న ఆంధ్రప్రదేశ్ లో గత ప్రభుత్వం సరైన సదుపాయాలు ఏర్పాటు చేయడంలో విఫలమైందని మంత్రి అన్నారు. నాటి పర్యాటక శాఖ మంత్రి శాఖపై దృష్టి సారించకుండా విపక్షాన్ని విమర్శించడానికే ప్రాధాన్యతనిచ్చిన కారణంగా అభివృద్ధి కుంటుపడిందన్నారు. ఛాలెంజ్ బేస్డ్ డెస్టినేషన్ డెవలప్ మెంట్ స్కీమ్ క్రింద రాష్ట్రంలోని నాగార్జున సాగర్, అహెూబిలం లో ట్రైనింగ్, మార్కెటింగ్, విజిటర్ మేనేజ్ మెంట్, మౌలిక సదుపాయాలు, వాటర్ సప్లై వంటివి ప్రవేశపెట్టి ఆయా ప్రాంతాలను అభివృద్ధి చేస్తామన్నారు. ప్రకృతి వైపరీత్యాలు, భారీ వర్షాలు, వరదల కారణంగా రాష్ట్రంలో పర్యాటక శాఖ బాగా నష్టపోయిందని మంత్రి దుర్గేష్ తెలిపారు. ఎన్టీఆర్ జిల్లా విజయవాడలో కృష్ణా నది మధ్యలో ఉన్న భవానీ ఐలాండ్, బెరంపార్క్ ప్రాంతాలు దెబ్బతిన్నాయని, దాదాపు రూ.12 కోట్ల నష్టం వాటిల్లిందన్నారు. ఇప్పటికే ఆయా ప్రాంతాలను పరిశీలించి అంచనా వేసి పునరుద్ధరణ చర్యలు చేపడుతున్నామన్నారు. త్వరితగతిన యథాస్థితికి తెచ్చేందుకు కృషి చేస్తున్నామన్నారు.

గొప్ప కవి బోయి భీమన్న జయంతిని నేడు విజయవాడలోని తుమ్మలపల్లి క్షేత్రయ్య కళాక్షేత్రంలో నిర్వహిస్తామని మంత్రి దుర్గేష్ తెలిపారు. ఏపీ టూరిజంతో కలిసి పనిచేసేందుకు రేపు వియత్నాం దేశం నుండి ప్రతినిధులు వస్తున్నారన్నారు. వారితో సంభాషించనున్నామన్నారు.

తూర్పుగోదావరి జిల్లా పర్యాటక సంస్థ తరపున కడియపు లంకలో ఉన్న నర్సరీలతో టూరిజం ప్రాజెక్టును అభివృద్ధి చేస్తామన్నారు. కడియం నర్సరీలో రిసార్ట్ ల ఏర్పాటుకు కృషి చేస్తామన్నారు. బోటు షికారు ఏర్పాటు చేసేందుకు జిల్లా కలెక్టర్, స్థానిక ప్రజా ప్రతినిధులు గోరంట్ల బుచ్చయ్య చౌదరి ప్రత్యేక దృష్టి సారించారని పేర్కొన్నారు. 2027లో గోదావరికి పుష్కరాలున్న నేపథ్యంలో రాజమహేంద్రవరాన్ని రివర్ ఫ్రంట్ గా అందంగా తీర్చిదిద్దేలా చర్యలు చేపడతామన్నారు. పర్యాటక శాఖలో కలుపు మొక్కల ఏరివేత కార్యక్రమం మొదలుపెట్టామని ఉగాది నాటికి నూతనత్వం ఉన్న పర్యాటక శాఖను చూస్తారన్నారు. ఐఆర్ సీటీసీ తో భాగస్వామ్యం అవుతామన్నారు. రుషికొండ ప్యాలెస్ ను ఎలా వినియోగించుకోవాలనే విషయంలో ఆలోచిస్తున్నామన్నారు. నాగార్జున సాగర్ లా పోలవరం భవిష్యత్ లో పర్యాటక కేంద్రంగా మారే అవకాశంగా ఉంది. పట్టిసీమ, పోలవరం ను అనుసంధానించి ఎలా పర్యాటకంగా అభివృద్ధి చేయాలన్న అంశంపై ఆలోచిస్తామన్నారు. తిరుమలలో పవిత్రత, లడ్డూ నాణ్యత కోల్పోయిన అంశాలను ప్రస్తావిస్తూ తిరుమల పవిత్రతను కాపాడుతామన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లో ఇప్పటికే కొన్ని ప్రారంభించాం రాబోయే రోజుల్లో మరిన్ని ప్రారంభించి పూర్తిస్థాయిలో పర్యాటకాన్ని అభివృద్ధి చేస్తామని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ తెలిపారు.

# జగన్ కు మరో షాక్.. నెల్లూరులో వైసీపీ ఖాళీ.!

**-టీడీపీలో చేరిన 15 మంది కార్పొరేటర్లు, నుడా మాజీ ఛైర్మన్.**
**-వీరితో పాటు టీడీపీలో చేరిన 50 మంది వైసీపీ నేతలు.**
**-పసుపు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన మంత్రి నారా లోకేష్.**



ఆంధ్ర ప్రగతి అమరావతి సెప్టెంబర్ 19:
నెల్లూరు పట్టణంలో వైసీపీ ఖాళీ అయింది. పురపాలక శాఖ మంత్రి పి.నారాయణ నేతృత్వంలో 15 మంది కార్పొరేటర్లు, ఓ కో-ఆప్షన్ సభ్యుడితో పాటు నుడా మాజీ ఛైర్మన్ ముక్కాల ద్వారకానాథ్, 50 మంది వరకు వైసీపీ నేతలు మంత్రి నారా లోకేష్ సమక్షంలో టీడీపీలో చేరారు. 3వ వార్డు కార్పొరేటర్ సంక్రాంతి అశ్విని, 4వ వార్డు కార్పొరేటర్ పి.ప్రత్యూష, 5వ వార్డు కార్పొరేటర్ ఓ.రవిచంద్ర, 6వ వార్డు కార్పొరేటర్ ఎమ్.మస్తానమ్మ, 9వ వార్డు కార్పొరేటర్ దామవరపు రాజశేఖర్, 10వ వార్డు కార్పొరేటర్ కిన్నెర ప్రేమ్ కుమార్, 11వ వార్డు కార్పొరేటర్ గోతం అరుణ, 14వ వార్డు కార్పొరేటర్ కర్తం ప్రతాప్ రెడ్డి, 15వ వార్డు కార్పొరేటర్ జి.వెంకటేశ్వర్ రెడ్డి, 16వ వార్డు కార్పొరేటర్ వి.శ్రీకాంత్ రెడ్డి, 47వ వార్డు కార్పొరేటర్ పొట్లూరు రామకృష్ణ, 48వ వార్డు కార్పొరేటర్ షేక్ ఇంతియాజ్, 49వ వార్డు కార్పొరేటర్ వి.రాజేశ్వరి, 51వ వార్డు కార్పొరేటర్ కాయల సాహిత్య, 54వ వార్డు కార్పొరేటర్ షేక్ సఫియా బేగం, కో-ఆప్షన్ మెంబర్ షేక్ జమీర్ టీడీపీలో చేరారు. ఉండవల్లి నివాసంలో వీరందరికీ పసుపు కండువాలు కప్పి మంత్రి నారా లోకేష్ పార్టీలోకి ఆహ్వానించారు.

# సీఎం చంద్రబాబు కు చెక్కులను అందజేసిన మంత్రి ఎన్ఎండి ఫరూక్.



ఆంధ్ర ప్రగతి అమరావతి సెప్టెంబర్ 19:
నంద్యాల జిల్లాలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ కు అందించిన చెక్కులను ఈరోజు ముఖ్యమంత్రివర్యులు చంద్రబాబు నాయుడుకు అందజేయడం జరిగింది మంత్రి ఫరూక్ తెలియజేశారు
ఈ సందర్భంగా మంత్రి ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ విజయవాడ వరద బాధితుల కోసం వారిని ఆదుకోవాలని పిలుపునివ్వడంతో నంద్యాల ప్రజలు ముందుకొచ్చి వారి వంతు ఆర్థిక సహాయాన్ని చెక్కు రూపంలో అందజేయడం జరిగిందని ఆ చెక్కులను మొదటి విడతలో మంత్రి నారా లోకేష్ కు అందించడం జరిగిందని అలాగే రెండో విడతలో ఈరోజు సీఎం చంద్రబాబు నాయుడు కు చెక్కులను ఇవ్వడం జరిగిందని మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ తెలియజేశారు వరద బాధితులను ఆదుకోవడంలో ముందుకొచ్చిన వారందరికీ మంత్రి ఫరూక్ కృతజ్ఞతలు తెలియజేశారు . అలాగే ఇంకా ప్రజలు ముందుకు వచ్చి వరద బాధితులను ఆదుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని తెలియజేశారు.

# కొరియోగ్రాఫర్ జానీ మాస్టర్ అరెస్ట్.!

ఆంధ్ర ప్రగతి అమరావతి సెప్టెంబర్ 19:




గత మూడు రోజులుగా అజ్ఞాతంలో ఉన్న డాన్స్ మాస్టర్ జానీ ని హైదరా బాద్ ఎస్ఓటీ, పోలీసులు బెంగళూరులో ఈరోజు ఉదయం అదుపులోకి తీసుకున్నారు. ఓ మహిళా డాన్సర్పై లైంగిక వేధింపులకు పాల్పడి పరారీలో ఉన్న ప్రముఖ కొరియోగ్రాఫర్ జానీ ఈ మేరకు ఆయనను హైదరాబాద్కు తీసుకొచ్చేం దుకు ఏర్పాట్లు చేస్తున్నారు. కేసు నమోదైన నాటి నుంచి జానీ మాస్టర్ నెల్లూరుకు పారిపోయాడని, హైదరాబా ద్ నగరంలోనే ఓ స్నేహితు డి ఇంట్లో తలదాచుకుంటు న్నట్లుగా మీడియాలో వార్తలు వచ్చాయి. అయితే, ఆయనను వెతికేందుకు మొత్తం నాలుగు బృందాలు రంగంలోకి దిగాయి. అలాంటి వార్తలకు చెక్ పెడుతూ.. ఇవాళ సైబరాబాద్ పోలీసులు జానీ మాస్టర్ను బెంగళూరులో అదుపులోకి తీసుకున్నారు. కాగా, ఇప్పటికే ఇలాంటి ఆరోపణలతోనే ఆయన గతంలో 6 నెలల పాటు జైలు జీవితం కూడా గడిపినట్లుగా తెలుస్తోంది.

# 3 ఏళ్లలో ప్రతి ఇంటికీ సురక్షిత నీరు .!

***(మొదటి పేజీ తరువాయి)***కానీ తర్వాత వచ్చిన ప్రభుత్వం పట్టించుకోలేదు. సురక్షిత తాగునీటిని ప్రతి ఇంటికీ నిరంతరం అందించేందుకు అవసరమైన ప్రణాళికలు సిద్ధం చేయాలి. సమీపంలోని రిజర్వాయర్ల నుండి గ్రామాలకు పైప్ లైన్లు ఏర్పాటు చేసి నిరంతర తాగునీరు సరఫరా అయ్యేలా యాక్షన్ ప్లాన్ రూపొందించుకోవాలి. ఇందుకోసం నీటి సామర్థ్యం, వినియోగంపై ఇరిగేషన్ అధికారులతో సమన్వయం చేసుకోవాలి. శాశ్వతంగా 95 లక్షల గృహాలకు నిరంతరం తాగునీరు అందించాలి, మిగతా 28 లక్షల ఇళ్లకు కుళాయి కనెక్షన్ ఇవ్వడానికి డీపీర్ సిద్ధం చేయండి. ఇందుకోసం అత్యున్నత స్థాయి కన్సల్టెంట్లను భాగస్వామ్యం చేయండి. సురక్షిత నీటితో పాటు వేగంగా సరఫరా అయ్యేలా, లీకేజీలను పర్యవేక్షించడానికి స్కాడా వంటి తాజా సాంకేతికతను ఉపయోగించాలి. పురోగతి లేని పనుల టెండర్లు రద్దు చేయాలి. వైసీపీ ప్రభుత్వం తప్పిదాలే జల్ జీవన్ మిషన్ ఆలస్యానికి కారణం...ఆ తప్పులు సరిదిద్ది కేంద్రాన్ని రిక్వెస్ట్ చేసి నిధులు తీసుకొస్తాం. 2027 నాటికి ప్రతి ఇంటికి కుళాయి ద్వారా సురక్షిత నీరు అందించడం ప్రభుత్వ ప్రధాన టార్గెట్. గత ఐదేళ్లలో జల్ జీవన్ మిషన్ పథకాన్ని పకడ్బందీగా అమలు చేసి ఉంటే ఈ పాటికే ప్రతి ఇంటికీ కుళాయి ద్వారా నీరు అందేది. పనులు చేపట్టిన గుత్తేదారులు నిర్ణయించిన కాలానికి మెయింటెనెన్స్ చేయడంతో పాటు ఏలాంటి క్వాలిటీ మెటీరియల్ వాడుతున్నారో తనిఖీలు చేయాలి. సాఫీగా సాగాల్సిన జల్ జీవన్ మిషన్ పథకాన్ని వైసీపీ కాంప్లికేట్ చేసింది. మళ్లీ 3 నెలల్లో పనులు పట్టాలెక్కించి పరుగుల పెట్టాలి." అని సీఎం చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు. ఈ సమీక్షలో ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, అధికారులు పాల్గొన్నారు.

# నంద్యాల క్రీడాకారులు జాతీయ స్థాయిలో రాణించాలి

## ప్రతిభగల క్రీడాకారులకు అన్ని విధాలుగా అండగా నేనుంటా - ఎన్ఎండి ఫిరోజ్.




ఆంధ్ర ప్రగతి నంద్యాల టౌన్ సెప్టెంబర్ 19: నంద్యాల పట్టణంలోని నూనెపల్లె మున్సిపల్ హై స్కూల్ గ్రౌండ్ నందు మండల స్థాయి ప్రభుత్వ పాఠశాల క్రీడాకారుల ఎంపిక పోటీలకు ముఖ్య అతిథిగా నంద్యాల టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ విచ్చేశారు అక్కడికి చేరుకున్న ఫిరోజ్ కు క్రీడాకారులు, పాఠశాల అధ్యాపకులు, పీఈటి మాస్టర్లు ఘనస్వాగతం పలికారు.
ఈ సందర్భంగా ఎన్ఎండి ఫిరోజ్ మాట్లాడుతూ విద్యార్థులు విద్యతో పాటు క్రీడాల్లో ప్రావీణ్యం సాధించాలని కోరారు. క్రీడాకారులందరూ ఉత్తమ ప్రతిభ కనబర్చి నంద్యాలకు మంచిపేరు తీసుకురావాలని పిలుపునిచ్చారు. అదేవిధంగా ఎన్నో ప్రయివేట్ పాఠశాలలకు లేని విశాలమైన క్రీడా గ్రౌండ్ సౌకర్యం పట్టణ నడిబొడ్డులో మన నంద్యాల ప్రభుత్వ పాఠశాలలకు ఉందని వీటిని సక్రమంగా వినియోగించుకుంటే మంచి క్రీడాకారులు నంద్యాల నుండి వస్తారని తెలిపారు. ప్రతిభ కల్గిన క్రీడాకారులను తాను అన్నివిధాలుగా తోడు ఉంటానని ఈ సందర్భంగా తెలిపారు. అనంతరం క్రీడాపోటీలను ప్రారంభించి క్రీడాకారులతో ఆప్యాయంగా మాట్లాడి వారికీ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్పోర్ట్స్ పీడీ మున్సిపల్ హై స్కూల్ హెడ్మాస్టర్ చలపతి , జనరల్ సెక్రటరీ శివప్రసాద్ , 19 వ వార్డు టిడిపి ఇన్చార్జి మున్నా , చలం బాబు బింగుమల్లే శ్యాంసుందర్ లాల్ వడ్డె జనార్ధన్ సుధాకర్ ఇసుక చాంద్ దీపక్ రెడ్డి 15 వార్డు నాగేశ్వరరావు బాలహాజీ రాజా కాజా శంకర్ సురేష్ చౌదరి సుబ్బయ్య హుస్సేన్ పీఈటీ మాస్టర్లు క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

# స్వర్ణాంధ్ర 2047 విజన్ ప్రణాళిక రూపొందించండి



**ఆంధ్ర ప్రగతి నంద్యాల టౌన్ సెప్టెంబర్ 19:** కేంద్ర ప్రభుత్వం చేపట్టిన వికసిత్ భారత్ 2047లో భాగంగా అభివద్ధి చెందిన ఆంధ్రప్రదేశ్ గా రాష్ట్రాన్ని తీర్చిదిద్దే లక్ష్యంతో స్వర్ణాంధ్ర ఏ2047 విజన్ డాక్యుమెంట్ ను రూపొందించి నవంబరు 1వ తేదీన ఆవిష్కరించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నట్టు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్ కుమార్ ప్రసాద్ వెల్లడించారు. స్వర్ణాంధ్ర ఏ 2047 విజన్ డాక్యుమెంట్ రూపకల్పనకు తీసుకోవాల్సిన చర్యలపై గురువారం రాష్ట్ర సచివాలయం నుండి జిల్లా కలెక్టర్లు, వివిధ శాఖాధిపతులు, కార్యదర్శులతో వీడియో సమావేశం నిర్వహించారు. కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాలు నుండి జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా, జాయింట్ కలెక్టర్ విష్ణు చరణ్, సీపీఓ వేణుగోపాల్, ఇతర జిల్లాధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్ కుమార్ ప్రసాద్ మాట్లాడుతూ ఏడాదికి 15శాతం వృద్ధి రేటు సాధనే లక్ష్యంగా స్వర్ణాధ్ర ఏ2047 విజన్ ప్రణాళికను రూపొందిస్తున్నట్టు తెలిపారు. 2047 నాటికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని అభివృద్ధి చెందిన రాష్ట్రంగా తీర్చిద్దడంతో పాటు 43 వేల డాలర్లకు పైగా తలసరి ఆదాయంతో కూడిన 2.4 ట్రిలియన్ డాలర్ల ఎకానమీ గల రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ ను తీర్చిదిద్దే లక్ష్యంతో ఈవిజన్ డాక్యుమెంట్ ను రూపొందిస్తున్నట్టు సిఎస్ పేర్కొన్నారు. అలాగే ప్రభుత్వ ప్రాధాన్యాలైన జీరో పేదరికం, ఈజ్ ఆఫ్ లివింగ్, సామాజిక మౌలిక సదుపాయాల అభివృద్ధి, డెమోగ్రాఫిక్ మేనేజిమెంట్, డేటా సెంటర్, ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్సు వంటి గ్రోత్ వంటి జిల్లాలో ప్రాముఖ్యం కలిగిన అంశాలను దృష్టిలో ఉంచుకుని ఐదేళ్ళ విజన్ కార్యాచరణ ప్రణాళికను రూపొందించుకోవాలని జిల్లా కలెక్టర్లకు స్పష్టం చేశారు. జిల్లా ప్రణాళిక ఆధారంగా చేసుకుని మండల స్థాయిలో ఐదేళ్ళ విజన్ కార్యాచరణ ప్రణాళికలను సిద్ధం చేయాలని చెప్పారు. అదే విధంగా ఈనెల 21 నుండి అక్టోబరు 5లోగా స్వర్ణాంధ్ర ఏ 2047పై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించేందుకు మండల, మున్సిపల్, గ్రామ పంచాయితీ స్థాయిల్లో అవగాహనా సదస్సులను నిర్వహించడం జరుగుతుందని సిఎస్ వెల్లడించారు. జిల్లా కలక్టర్ల స్థాయిలో రైతులు, ప్రముఖ వ్యక్తులు, ఇతర ప్రముఖ సంఘాల ప్రతినిధులతో సమావేశాలు నిర్వహించి అవగాహన కల్పించాలన్నారు. జిల్లా స్థాయిలో ఎంపి, ఎంఎల్ఏ, ఎంఎల్సి తదితర ప్రజాప్రతినిధులతో సమావేశాలు నిర్వహించాలని జిల్లా కలెక్టర్లను సిఎస్ సూచించారు. స్వర్ణాంధ్ర ఏ2047పై విద్యార్థుల్లో అవగాహన కల్పించేందుకు ఈనెల 21 నుండి అక్టోబరు 5వ తేదీల మధ్య వివిధ పాఠశాలల,కళాశాలల విద్యార్థిణీ విద్యార్థులకు వ్యాస రచన,వ్యకృత్వ తదితర పోటీలను నిర్వహించాలని జిల్లా కలక్టర్లకు సిఎస్ స్పష్టం చేశారు. అనంతరం జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ స్వర్ణాంధ్ర ఏ 2047 విజన్ డాక్యుమెంట్ రూపకల్పనలో భాగంగా అన్ని శాఖల నుండి ప్రణాళికలు తెప్పించుకోవాలని సిపిఓ ను ఆదేశించారు. సెప్టెంబరు 30 నాటికి మండల వారీ ప్రణాళికలు, అక్టోబరు 15లోగా జిల్లా ప్రణాళిక సిద్ధం చేయాలని సూచించారు.

# ఘనంగా బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి జన్మదిన వేడుకలు

## -ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు, బ్రెడ్లు పంపిణి.
## -షిరిడీ సాయిబాబా ఆలయంలో భక్తులకు అన్నదానం.



ఆంధ్ర ప్రగతి నంద్యాల టౌన్ సెప్టెంబర్ 19: సీనియర్ రాజకీయ నాయకులు, రాయలసీమ ఉద్యమనేత, మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి జన్మదిన వేడుకలు నంద్యాల పట్టణంలో ఘనంగా జరిగాయి. గురువారం బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి జన్మదిన సందర్భంగా నంద్యాల ప్రభుత్వం ఆసుపత్రిలో టీడీపీ నాయకులు, మాజీ కౌన్సిలర్ నరహరి విశ్వనాథ్ రెడ్డి ఆధ్వర్యంలో రోగులకు పండ్లు, బ్రెడ్లు పంపిణి చేశారు. అదేవిధంగా సీనియర్ జర్నలిస్ట్ యం. వి. రమణారెడ్డి ఆధ్వర్యంలో నంద్యాల ఆర్ టీ సి బస్టాండ్ సమీపంలోని జమ్ములపరమేశ్వరీ ఆలయం ఎదురుగా ఉన్న శ్రీ షిరిడి సాయిబాబా ఆలయంలో బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి పుట్టినరోజును పురస్కరించుకొని విశేష పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి పేరుపై అర్చన, అభిషేకం, తదితర ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ ప్రాంగణంలో సాయిబాబా ఉత్సవ విగ్రహంతో పల్లకిసేవ, కేక్ కట్ చేసి భక్తులకు పంపిణి చేసి, శ్రీ సాయిబాబాస్వామికి మధ్యాహ్న హారతి ఇచ్చి సాయి భక్తులకు అన్నదానం చేశారు.
ఈ సందర్భంగా టీడీపీ నాయకులు నరహరి విశ్వనాథ్ రెడ్డి, యం. వి. రమణారెడ్డిలు మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లోనే ప్రత్యేక గుర్తింపు పొంది, రాయలసీమకు నీళ్లు, నిధులు, నియామకాల కోసం అలుపెరుగని పోరాటం చేస్తున్న మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు నంద్యాల పట్టణంలో ఘనంగా




జరుపుకోవడం జరిగిందన్నారు.
ఈ కార్యక్రమంలో డాక్టర్ సోహెల్, టెలికామ్ సంస్థ సలహా కమిటీ సభ్యులు పెరుమాళ్ళ విజయకుమార్, పాణ్యం శ్రీనివాస్ యాదవ్, టీడీపీ నాయకులు పి. వి కృష్ణారావు, కోడూరు సంజీవరెడ్డి, పబ్బతి బొమ్మిరెడ్డి, శశిశేఖర్ శర్మ, అజయ్, సూరి, మద్దూరు పుల్లారెడ్డి, దేవనగర్ దస్తగిరి, కిరణ్ కుమార్, మనోజ్ కుమార్, పుసులూరు విజయ్, సాయిబాబా దేవాలయ వ్యవస్థాపకులు యల్లస్వామి, ప్రముఖ వ్యాఖ్యాత ప్రభాకర్, తదితరులు పాల్గొన్నారు.

# బొజ్జయ్యను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే శిల్పా



ఆంధ్ర ప్రగతి మహానంది సెప్టెంబర్ 19: మహానంది మండలం గాజులపల్లి గ్రామంలోని వైసిపి నాయకుడు బోజ్జయ్య గత కొన్ని రోజుల క్రితం అనారోగ్యంతో ఆసుపత్రిలో చికిత్స నిమిత్తం ఇంటి వద్ద ఉన్నారు. గురువారం శ్రీశైలం నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డి ఆయనను పరామర్శించారు. అనంతరం వారి ఆరోగ్య క్షేమాల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు కొండా మధుసూదన్ రెడ్డి, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# సీఎం చంద్రబాబుకు చెక్కులను అందజేసిన శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా



ఆంధ్రప్రదేశ్ అమరావతి సెప్టెంబర్ 19:
విజయవాడ వరద బాధితుల సహాయార్థం సిఎం రిలీఫ్ ఫండ్ కు శ్రీశైలం నియోజకవర్గ ప్రజలు ఇచ్చిన రూ. 2, 22,70,749/- ల విరాళాన్ని ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు కు అందజేసిన శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర రెడ్డి బుడమేరు వరద విపత్తులో సర్వం కోల్పోయిన విజయవాడ వాసులకు మేముసైతం అంటూ శ్రీశైలం ఎమ్మెల్యే శ్రీ బుడ్డా రాజశేఖర రెడ్డి గారి పిలుపు మేరకు ముందుకు వచ్చి విరాళాలు అందించిన శ్రీశైలం నియోజకవర్గ ప్రజలకు కృతజ్ఞతలు తెలిపిన గౌరవ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు.వరద బాదితుల సహాయార్థం విరాళం అందించిన ప్రతి ఒక్కరి వివరాలు ముఖ్యమంత్రి కి అందజేత, శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర రెడ్డి ని అభినందించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుఅంతకుముందు శ్రీశైలం భ్రమరాంబ మల్లికార్జున స్వామి అమ్మవార్ల చిత్రపటం, ప్రసాదం మరియు శేషవస్త్రాన్ని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కు అందజేసిన ఎమ్మెల్యే శ్రీ బుడ్డా రాజశేఖర రెడ్డి.కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర మంత్రులు శ్రీ ఎన్.యం.డి ఫరూక్, శ్రీ బిసి జనార్ధన్ రెడ్డి, శ్రీశైలం నియోజకవర్గ ముఖ్య నాయకులు, మండల అధ్యక్షులు, క్లస్టర్ ఇంచార్జీలు తదితరులు.

# హొం మంత్రి అనితను కలిసిన ముంబయ్ నటి జెత్వాని.!



ఆంధ్ర ప్రగతి అమరావతి, సెప్టెంబర్, 19: ముంబయ్ నటి జెత్వాని కేసులో ఎంతటివారున్నా చట్టపరంగా శిక్షపడేలా చేస్తామని హొంమంత్రి వంగలపూడి అనిత వెల్లడించారు. సచివాలయంలోని హొంమంత్రి ఛాంబర్ లో కుటుంబ సభ్యులతో సహా తనను కలవడానికి వచ్చిన ముంబయ్ నటి జెత్వానికి హొంమంత్రి అనిత ధైర్యం చెప్పారు. ఇప్పటికే ముగ్గురు ఐపీఎస్ అధికారులపై చట్టపరంగా చర్యలు తీసుకున్న విషయాన్ని హొం మంత్రి గుర్తు చేశారు. అందుకు ముంబయ్ నటి జెత్వాని ప్రభుత్వం, హొం మంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. తనపై కుక్కల విద్యాసాగర్ పెట్టిన అక్రమ కేసులు ఎత్తివేయాలని హొంమంత్రిని నటి జెత్వాని కోరారు. కేసు ముగిసేవరకూ విజయవాడలో ఉన్నప్పుడు తనకు భద్రత కల్పించాలని నటి జెత్వాని హొంమంత్రికి వినతి పత్రం అందజేశారు. దీనిపై స్పందించిన హొంమంత్రి భద్రత విషయంలో భయపడాల్సిన అవసరంలేదని లోతైన విచారణ చేసి నిందితులకు శిక్షపడే వరకూ ప్రభుత్వం, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సహా అందరూ ఆమెకు అండగా ఉంటామన్నారు. కొత్త ప్రభుత్వం స్పందించిన తీరు వల్లే ధైర్యంగా తమ బాధను గొంతు విప్పి చెప్పుకోగలిగామని ముంబయ్ నటి జెత్వాని తండ్రి హొంమంత్రితో అన్నారు. కేసు నమోదైన అనంతరం తన వ్యక్తిత్వ హననానికి పాల్పడిన పత్రిక, ఛానల్ ల గురించి ముంబయ్ నటి జెత్వాని హొంమంత్రికి బావోద్వేగంతో వివరించారు. భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చి 75 ఏళ్లయినా ఇంకా స్వేచ్ఛ రాలేదనడానికి నీ పరిస్థితి మరో ఉదాహరణ అంటూ హొంమంత్రి అనిత జెత్వానిని ఓదార్చారు.

# మంత్రి రజనీ అవినీతి దందా..

## హొంమంత్రికి ఫిర్యాదు చేసిన బాధితులు.!



ఆంధ్ర ప్రగతి అమరావతి సెప్టెంబర్ 19: మాజీ మంత్రి విడదల రజినీపై పల్నాడు జిల్లా స్టోన్ క్రషర్ యాజమాన్యం హొం మంత్రి అనితకు ఫిర్యాదు చేసింది. విడుదల రజినీ అక్రమాలకు పాల్పడ్డారంటూ ఫిర్యాదు చేయగా మంత్రి అనిత సానుకూలంగా స్పందించారు. విడుదల రజినీ అక్రమాలపై విచారణకు హొంమంత్రి ఆదేశించారు. మాజీ మంత్రి విడుదల రజినీ, అప్పటి విజిలెన్స్ ఎస్పీ జాషువా, రజినీ పిఏ గోపి కలిసి 2.50 కోట్ల రూపాయలు వసూలు చేసినట్లు పల్నాడు జిల్లా యడ్లపాడు బాలాజీ స్టోన్ క్రషర్ యాజమాన్యం నుంచి ఫిర్యాదులో పేర్కొంది. తమకు న్యాయం చేయాలని ఫిర్యాదుదారులు హొం మంత్రిని కోరారు.మంత్రి విడదల రజిని అవినీతి బాగోతం ఒక్కొక్కటిగా బయటకు వస్తున్నాయి. చిలకలూరిపేట నియోజకవర్గం పసుమర్రు గ్రామంలో ప్రభుత్వ రిజిస్ట్రేషన్ ప్రకారం ఎకరా రూ12 లక్షలు పలకగా జగనన్న ఇళ్ల స్థలాల కోసం ప్రభుత్వానికి ఇస్తే ఎకరాకు 31 లక్షలు ఇప్పిస్తానంటూ మంత్రి రజిని రైతులకు ఎరవేశారని ఆరోపణలు ఉన్నాయి. మొదటి రెండు విడతల్లో 50 ఎకరాలు సేకరించగా ఎకరాకు రెండున్నర లక్షల చొప్పున కోటీ 16 లక్షలు రైతుల నుంచి వసూలు చేసినట్లు సమాచారం. మూడు, నాలుగు విడతల్లో 100 ఎకరాల వరకు సేకరించగా ఎకరాకు ఏడున్నర లక్షలు చొప్పున ఏడున్నర కోట్లు ఇవ్వాలంటూ రైతుల నుంచి ముందుగానే చెక్కులు, నోట్లు తీసుకున్నారు.

# కాకి రూపంలో పితృదేవతలు !



ఆంధ్ర ప్రగతి సెప్టెంబర్ 19:
మహాలయంలో మనం కాకులకు ఆహారం ఎందుకు పెడతాము? మన పూర్వీకులు కాకులుగా మారారా? అయితే ఇంతటి అల్ప పక్షిగా ఎందుకు మారారు? ఏదైనా పెద్ద స్థాయిలో ఉన్న పక్షిగా ఎందుకు మారలేదు?' అని భక్తుడొకరు పరమాచార్య స్వామివారిని అడిగాడు.స్వామివారు ఒకసారి చిరునవ్వి, 'తమిళంలో మనం కాకిని 'కాకా' అని పిలుస్తాము. ఇక ఏదైనా ప్రాణిని మనం అవి చేసే శబ్దాలతో పిలుస్తామా? పిల్లిని 'మ్యావ్' అని, చిలుకలు కికి అంటాయి కాబట్టి వాటిని 'కికి' అని పిలుస్తామా? లేదు! కాకిని దాని అరుపుతో పిలుస్తాము. అదే దాని ప్రత్యేకత. క అంటే కాపాత్తు (కాపాడు), రక్షించు అని అర్థం. కనుక నువ్వు కాకికి ఆహారం పెట్టి 'కా కా' అని పిలిస్తే, కాపాడు అని పితృదేవతలని అడిగినట్టు! విరివిగా ఉంటాయి, ఏది పడితే అది తింటాయి కాబాట్టి కాకిని నువ్వు అల్పపక్షి అంటున్నావు. కాకి ఎంత గొప్పదో ఇప్పుడు చెబుతాను విను. అది బ్రహ్మముహూర్తంలో లేస్తుంది. కా.. కా అని అరచి నిన్ను నిద్రలేపుతుంది. ఒక్కోసారి కోళ్ళు సరిగ్గా సమయానికి లేవవు. కాని కాకి సరైన సమయానికి లేస్తుంది. అది కా..కా అని అరుస్తూ నీ జపానికి సరైన సమయమైన బ్రహ్మముహూర్తంలో నిన్ను నిద్రలేపుతుంది. అది పూజకు సరైన నిర్దేశం. అంతేకాక, దానికి ఆహరం దొరికితే ఇతర కాకులను పిలుస్తుంది. ఆహారాన్ని పంచుకుని తినండి అని మనకు తెలిపే వేరే ప్రాణుల్లో కనపడని ఒక ప్రత్యేకక లక్షణం కలిగినది. మరలా సాయంత్రం నిద్రకు ఉపక్రమించే ముందు, మరలా కా..కా అని అంటుంది. ఆ రోజు జరిగిన అన్ని విషయాలకు భగవంతునికి కృతజ్ఞతగా. అలాగే, కాకులు సూర్యాస్తమయం తరువాత ఏమీ తినవు. ఇది శాస్త్రములు చెప్పిన ఉత్తమమైన విషయం కూడా. ఇది ఎంతమంది పాటిస్తున్నారు?కనుక నాకు తెలిసి కాకి అల్ప ప్రాణి కాదు. అది మనకు ఎంతో నేర్పుతుంది. అందుకే పితృ దేవతలు కాకి రూపంలో వస్తారు. మరొక్క విషయం . . . కేవలం మహాలయంలోనే కాదు, ప్రతిరోజూ కాకికి ఆహారం పెట్టు.కాకి మనకు అద్వైతాన్ని కూడా నేర్పుతుంది.నువ్వు పెట్టిన ఆహారాన్ని చూడగానే కాకి ఎంతో సంతోషపడి ఆ ఆహారాన్ని స్వీకరిస్తుంది. అది తినడం చూడడం వల్ల నువ్వు కూడా ఆనందాన్ని పొందుతావు. కనుక ఇరువురు ఆనందంగా ఉంటారు. ఇద్దరూ భగవత్ స్వరూపులే!' అని తెలిపారు.

# ఏపీకి తిరిగి ఊపిరి పోసిన కూటమి పాలన.!



**-ఐదేళ్ల వైసీపీ అరాచకం నుంచి.. రూ.5కే కడుపు నింపే స్థితికి.**

**ఇది మంచి ప్రభుత్వం" నినాదంతో వంద రోజుల్లో ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలపై ప్రచారం.**

**-ఈ నెల 20 నుంచి "ఇది మంచి ప్రభుత్వం" నినాదంతో ఆరు రోజులపాటు ఇంటింటికీ వెళ్లి ప్రజల్ని కలుస్తాం.**

**-ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్.**

ఆంధ్ర ప్రగతి నంద్యాల టౌన్ సెప్టెంబర్ 19: రాష్ట్రంలో ఎన్డీయే అధికారంలోకి వచ్చి వంద రోజుల వుతున్న సందర్భంగా ఈ నెల 20 నుంచి ఇది మంచి ప్రభుత్వం నినాదంతో మంత్రులు, ఎమ్మెల్యేలు ఆరు రోజులపాటు ఇంటింటికీ వెళ్లి ప్రజల్ని కలవనున్నామని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ పేర్కొన్నారు.ఈ సందర్భంగా మంత్రి ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ చంద్రబాబు సారథ్యంలోని ఎన్డీయే ప్రభుత్వం తొలి వందరోజుల్లో అమలు చేసిన సంక్షేమ పథకాన్ని, చేపట్టిన ముఖ్యమైన కార్యక్రమాల్ని వారికి వివరిస్తామన్నారు. ఆరు ముఖ్యమైన అంశాలతో కరపత్రాన్ని రూపొందించారని, ప్రభుత్వ లోగోతోనే కరపత్రాన్ని సిద్ధం చేశారన్నారు. "సంక్షోభంలోనూ సంక్షేమం సాధించి, అభివృద్ధికి రెక్కలు తొడిగి, మొదటి వంద రోజుల్లోనే 'ఇది మంచి ప్రభుత్వం' అని ప్రజల చేత అనిపించుకుంటోంది కూటమి ప్రభుత్వం" అని పేర్కొన్నారు. 16,437 పోస్టుల భర్తీకి మెగా డీఎస్సీ ప్రకటించడం ద్వారా నిరుద్యోగ యువతకు అండ,పింఛను మొత్తాన్ని ఒకేసారి రూ.1000 పెంచి రూ.4వేలు చేయడంతో పాటు, ఎన్డీయే అధికారంలోకి వచ్చిన మొదటి నెలలో ఒక్కొక్కరికీ రూ.7 వేల చొప్పున అందజేశాం. ఒకేరోజు 65.18 లక్షల మందికి ఇంటింటికీ వెళ్లి రూ.4,408 కోట్లు పంపిణీ చేశాం. దేశంలోనే ఇదో తిరుగులేని సంక్షేమ చరిత్ర.ప్రతినెలా ఒకటో తేదీనే ఉద్యోగులకు జీతాలు ఇస్తున్నాం. ధాన్యం కొనుగోలు బకాయిలు రూ.1,674.47 కోట్లు చెల్లించి అన్నదాతను ఆదుకున్నాం. స్థానిక సంస్థలకు రూ.1,452 కోట్లు ఇచ్చి పంచాయతీలకు ప్రాణం పోశాం.పేదలకు పూటకు రూ.5కే ఆకలి తీర్చే 100 అన్నక్యాంటీన్లను పునఃప్రారంభించాం. ల్యాండ్ టైటిలింగ్ యాక్టు్ను రద్దుచేసి ప్రజల ఆస్తులకు భద్రత కల్పించాం. విజయవాడ నగరం వరదల్లో విలవిల్లాడుతున్నప్పుడు చంద్రబాబు పది రోజులపాటు బస్సులోనే ఉంటూ, నిద్రాహారాలు మాని ప్రజల్ని ఓ తండ్రిలా కాపాడారు.తాను పది రోజులు బస్సులోనే పడుకొని పనిచేసి ఆదర్శంగా నిలిచారు. ఆయన శ్రమ రాష్ట్రం లోపలా బయటా అన్ని వర్గాల ప్రజల ప్రశంసలు పొందిందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ వివరించారు.

# తిరుమల ప్రతిష్టను గత ప్రభుతం దెబ్బతీసింది..!

**-టీటీడీలో ప్రక్షాళన ప్రారంభించాం. -ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు**





ఆంధ్ర ప్రగతి అమరావతి సెప్టెంబర్ 19: పేదవాని ఆకలి తీర్చేందుకు ఎంతో పవిత్ర లక్ష్యంతో చేపట్టిన అన్న క్యాంటీన్ల ద్వారా అన్న దానం చేసేందుకు ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటోందని వీటిని సూర్తిగా తీసుకుని సమాజంలోని దాతలు కూడా అన్ని విధాలా ముందుకు రావాలని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పిలుపునిచ్చారు.గురువారం రాష్ట్ర సచివాలయ ప్రాంగణంలో నూతనంగా ఏర్పాటు చేసిన అన్న క్యాంటీన్ ను సియం ప్రారంభించి ప్రజలకు స్వయంగా అన్నం వడ్డించారు. అనంతరం అక్కడ ఉన్న కొంత మంది మహిళలు, ఆటో డ్రైవర్ తదితరులతో సియం కొద్దిసేపు మాట్లాడారు.అన్న కాంటీన్ ద్వారా అందిస్తున్న అన్నం ఇతర వంటకాలు ఏవిధంగా ఉన్నాయని అడగ్గా భోజనం చాలా బాగుందని 5రూ.లకే మంచి ఆహారాన్ని అందించడం పట్ల వారు సియకు ధన్యవాదాలు తెలియజేశారు.గత 5ఏళ్ళ కాలంలో అన్న క్యాంటీన్లు లేక భోజనం కోసం అనేక ఇబ్బందులు పడ్డామని వారు సియంకు వివరించారు. అనంతరం సియం చంద్రబాబు అక్కడ మీడియాతో మాట్లాడుతూ ఈప్రభుత్వం వచ్చిన 100 రోజుల్లోనే 175 అన్న క్యాంటీన్లను ప్రారంభించామని గతంలో ఉన్న 203 క్యాంటీన్లను పూర్తిగా పునరుద్దరిస్తామని చెప్పారు. అసెంబ్లీ నియోజకవర్గానికి ఒకటి ఉండేలా పట్టణాల్లో అయితే మరిన్ని అన్న క్యాంటీన్లు అందుబాటులోకి తెస్తున్నట్టుతెలిపారు.పూటకు కేవలం 5రూ.లకే రుచికరమైన,పౌష్ఠికాహారాన్ని పరిశుభ్రమైన వాతావరణంతో కూడిన ప్రాంతంలో మూడు పూటలు కలిపి 15రూ.లకే అందిస్తున్నామని దేశంలో ఎక్కడా ఈవిధంగా లేదని అన్నారు.పేదవాడి ఆకలి దప్పులు తీర్చేందుకు ప్రజలకు అందుబాటులో ఉండే అన్న క్యాంటీన్లు గత ప్రభుత్వం దుర్మార్గంగా రద్దు చేసిందని అన్నారు. గత ప్రభుత్వం పవిత్రమైన తిరుమల తిరుపతిని అపవిత్రం చేసింది-ప్రక్షాళన ప్రారంభించాం.

తిరుమలలో గత ప్రభుత్వం భక్తులకు నాసిరకం భోజనం పెట్టి తిరుమల తిరుపతి పవిత్రతను దెబ్బతీయడమే గాక భక్తుల మనోభావాలను దెబ్బతీసిందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. ప్రసాదం తయారీలో నాసిరకమైన ముడి సరుకులను వాడారని ఇందుకు సంబంధించి ఆధారాలు దొరికిన తర్వాత బాధ్యులపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. తిరుపతి వేంకటేశ్వరస్వామి హిందువులకు కలియుగ ప్రత్యక్ష దైవమని అలాంటి తిరుమలను గత ప్రభుత్వం పూర్తిగా అపవిత్రం చేసిందని తిరుమల ప్రక్షాళనను ప్రారంభించామని అన్నారు.

### వరద బాధితులకు మానతాదృక్పదంతో మెరుగైన ఫ్యాకేజిని అందించి ఆదుకుంటున్నాం.

విజయవాడ బుడమేరు వరద బాధితులకు గతంలో ఎన్నడూ లేని విధంగా మరీ ముఖ్యంగా తన రాజకీయ జీవితంలో ఎప్పుడూ చూడని రీతిలో మానవతా దృక్పధంతో మెరుగైన ఫ్యాకేజిని అందించి అన్ని విధాలా ఆదుకుంటున్నామని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు.జగన్ ప్రభుత్వం బుడమేరును పూర్తిగా నిర్లక్ష్యం చేయడంతోనే వరద పరిస్థితులు ఎదుర్కోవాల్సి వచ్చిందని 10 రోజుల పాటు అధికార యంత్రాంగమంతా బాధితులకు అండగా ఉండి అన్ని విధాలా సహాయ సహకారాలు అందించి ఆదుకుందని చెప్పారు.ఇళ్ళచుట్టూ నీరు చేరిన గ్రౌండ్ ఫ్లోర్ కుంటుంబాలకు 25 వేల రూ.లు, మొదటి ఫ్లోర్ వారికి 15వేలు,ఆపైగల వారికి 10వేల రూ.లు వంతున పరిహారం ఇవ్వడంతో పాటు వరద బాధితులందరికీ 25 కిలోల బియ్యంతో కూడిన 6 రకాల పలు నిత్యావసర సరుకులతో కూడిన కిట్లను అందించి ఆదుకున్నట్టు సియం తెలిపారు. వరద బాధితులను ఆదుకునేందుకు ముందుకు రావాలని తాను ఇచ్చిన పిలుపునకు స్పందించి గతంలో ఎన్నడూ లేని విధంగా ధాతలు పెద్దఎత్తున సియం సహాయ నిధికి విరాళాలు అందించడం పట్ల రాష్ట్ర ప్రజలందరి తరుపున ధన్యవాదాలు తెలియజేస్తున్నట్టు సియం చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు.ఇప్పటి వరకూ సియం సహాయ నిధికి 350 కోట్ల రూ.ల వరకూ విరాళాలు అందాయని అన్నారు.

బుడమేరు ఆధునీకరణకు గతంలో రూ.150 కోట్లు మంజూరు చేస్తే గతం ప్రభుత్వం రద్దుచేసింది.

గతంలో తాను సియంగా ఉండగా బుడమేరు ఆధునీకరణకు 5 పనులకు గాను 150 కోట్ల రూ.లను మంజూరు చేస్తే గత జగన్ ప్రభుత్వం ఆపనులను రద్దు చేయడంతో పాటు పలు ఆక్రమణలకు పాల్పడంతో నేడు బుడమేరుకు వరదలు వచ్చి ప్రజలు అనేక ఇబ్బందులు పడాల్సి వచ్చిందని సియం చంద్రబాబు పేర్కొన్నారు.బుడమేరు ద్వారా మరలా వరదలు రాకుండా బుడమేరు ఆధునీకరణకు పెద్దఎత్తున చర్యలు తీసుకుంటున్నామని సియం చంద్రబాబు స్పష్టం చేశారు.ఈకార్యక్రమంలో రాష్ట్ర మున్సిపల్ పరిపాలన శాఖ మంత్రి పి.నారాయణ, ఆశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అనిల్ కుమార్ సింఘాల్,గుంటూరు జిల్లా కలక్టర్ నాగలక్ష్మి,సిడిఎంఏ హరినారాయణ,జెసి భార్గవ్ తేజ్,ఎంఎల్సి పి.అనురాధ, తాడికొండ ఎంఎల్ఏ టి.శ్రావణ్ కుమార్, హరేకృష్ణ ఫౌండేషన్ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# ఆక్వాను దెబ్బతీసిన జగన్ సర్కార్

## మంత్రి కొల్లు రవీంద్ర విమర్శలు



అమరావతి,ఆంధ్ర ప్రగతి సెప్టెంబర్ 19:
జగన్ హయాంలో ఆక్వా రంగం పూర్తిగా దెబ్బతిన్నదని మంత్రి కొల్లు రవీంద్ర ఆరోపించారు. అన్నిరంగాలను విఫలం చేసినట్లే ఈ రంగాన్ని కూడా భ్రష్టు పట్టించారని మండిపడ్డారు. కృష్ణా జిల్లా పామర్రు మండలం కురుమద్దలిలో ఆక్వా ప్రాసెసింగ్ ప్లాంట్‌ను మంత్రి కొల్లు రవీంద్ర ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఏపీని ఆక్వా హబ్‌గా మారుద్దామని పిలుపునిచ్చారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల భాగస్వామ్యంతో ముందుకు వెళ్దామన్నారు. గత ప్రభుత్వ హయాంలో సీడ్, ఫీడ్ విషయంలోనూ జగన్ వేధింపులకు గురి చేశారని మండిపడ్డారు. జే ట్యాక్స్ బాదుడుతో ఆక్వా రంగం సర్వనాశనమైందని, ఫిష్ ఆంధ్ర పేరుతో మత్స్య రంగాన్ని జగన్ ఫినిష్ చేశారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో కేంద్ర మంత్రి శ్రీనివాస వర్మ, పలువురు ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# నందిగం రిమాండ్ పొడిగింపు



అమరావతి,ఆంధ్ర ప్రగతి సెప్టెంబర్ 19:
వైకాపా మాజీ ఎంపీ నందిగం సురేష్‌కు రిమాండ్‌ను పొడిగించారు. మరో 14 రోజుల పాటు రిమాండ్ పొడిగిస్తూ న్యాయస్థానం ఉత్తర్వులు జారీ చేసింది. మంగళగిరిలోని తెదేపా కేంద్ర కార్యాలయంపై దాడి కేసులో ఆయన్ను పోలీసులు అరెస్టు చేశారు. ఇటీవల రెండు రోజుల విచారణలో భాగంగా నందిగం సురేష్‌కు 45 ప్రశ్నలు వేసి పోలీసులు సమాచారం రాబట్టారు. అత్యధిక ప్రశ్నలకు సమాధానం ఇవ్వకపోయినా కేసు దర్యాప్తులో కీలకమైన నాలుగైదు ప్రశ్నలకు అవసరమైన సమాధానం చెప్పారని సమాచారం. వైకాపా కేంద్ర కార్యాలయంలో ప్రెస్‌మీట్ ఉందని, దానికి హాజరుకావాలని సమాచారమిచ్చి పిలిపించారని, అందుకే తాను ఆరోజు అక్కడికి వెళ్లానని బాపట్ల మాజీ ఎంపీ నందిగం సురేష్ పోలీసులకు వెల్లడించారు. తాడేపల్లిలోని ఆ పార్టీ కేంద్ర కార్యాలయం నుంచే మంగళగిరిలోని తెదేపా కేంద్ర కార్యాలయంపై దాడికి కుట్ర జరిగిందని పోలీసులు నిర్ధరించుకున్నారు.

# అమరావతికి పెట్టుబడులు రాకుండా కుట్రలు

## మాజీమంత్రి సోమిరెడ్డి విమర్శలు




అమరావతి,ఆంధ్ర ప్రగతి సెప్టెంబర్ 19:
రాజధానికి ఎలాంటి పెట్టుబడులు రాకూడదనే లక్ష్యంతో వైకాపా కుట్రలు పన్నుతోందని మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ధ్వజమెత్తారు. అమరావతిలోని ఎన్టీఆర్ భవన్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. అమరావతి సముద్ర నీటి మట్టం కంటే 35 మీటర్ల ఎత్తులో ఉందని తెలిపారు. రాజధానిలో యథావిధిగా కార్యకలాపాలు జరుగుతుండటం చూసి వైకాపా నేతలు ఓర్వలేకపోతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. నెల్లూరులో మాజీ మంత్రి కాకాణి మూడో కేజీఎఫ్ అని దుయ్యబట్టారు. ఆయన నోరు అదుపులో పెట్టుకోకుండా సీఎం చంద్రబాబు గురించి మాట్లాడితే సహించేది లేదని హెచ్చరించారు. కాకాణి అవినీతిపై త్వరలోనే చర్యలు ఉంటాయన్నారు. జగన్ వైఖరితో విసిగిపోయి ఆ పార్టీని పలువురు నేతలు వీడుతున్నారన్నారు. వైకాపా మొత్తం ఖాళీ అయి ఇక ఆ పార్టీలో జగన్, ఆయన భార్య భారతి మాత్రమే మిగిలిపోతారేమోనని వ్యాఖ్యానించారు.

# ఏపీలోనూ హైడ్రా తరహా వ్యవస్థను తీసుకొస్తాం.!

## -మంత్రి కొలుసు పార్థసారథి

ఆంధ్ర ప్రగతి అమరావతి సెప్టెంబర్ 19: తెలంగాణ రాష్ట్రంలో భూకబ్జాదారులకు గుండెల్లో దడ పుట్టిస్తున్న హైడ్రా ఇప్పుడు ఏపీలో భూకబ్జాదారులకు దడ పుట్టించనుంది. అదే తరహాలో హైడ్రా వ్యవస్థ ను తీసుకొస్తామని మంత్రి పార్థసారథి వెల్లడించారు. ఇవాళ ఏపీ సచివాలయం లో మీడియాతో మంత్రి కొలుసు పార్థసారథి మాట్లాడుతూ.. త్వరలోనే ఏపీలో కూడా హైడ్రా తరహా లో అక్రమ నిర్మాణాలను తొలగిస్తామని స్పష్టం చేశారు. సుప్రీంకోర్టు తీర్పు పరిగ ణలోకి తీసుకుంటామని తెలిపారు. జగనన్న కాలనీ ల్లో అక్రమ నిర్మాణాలపై విచారణ ముగిసిందని చెప్పారు. నివేదిక ఆధా రంగా చర్యలు ఉంటాయని పార్థసారధి స్పష్టం చేశారు. వైసీపీ హయాంలో పని చేసిన ప్రజాప్రతినిధులే చాలా అక్రమ నిర్మాణాలు చేపట్టారని ఆరోపణలు చేశారు. వాటిపై కూడా ప్రత్యేక దృష్టిసారించి కూల్చివేత లకు చర్యలు తీసుకుంటా మని హెచ్చరించారు. జర్నలిస్టుల సమస్యలపై త్వరలోనే యూనియన్



నాయకులతో సమావేశం ఏర్పాటు చేసి, సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు.